## 'కోట్ల' గెలిచినా... 'బుగ్గన' ఓడినా... 'డోన్'లో రెపరెపలాడేది.. ఎర్రజెండా..నే

(మొదటి పేజీ తరువాయి ) :

దక్కిన గౌరవమన్నారు. సిపిఐ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సిపిఐ పార్టీ ఆద్వర్యంలో భారీ ర్యాలీ, బహిరంగసభ డోన్‌లో జరిగింది. పార్టీ మండల కార్యదర్శి నారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంఎల్‌ఏ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ హాజరవ్వగా, ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా కార్యదర్శి రంగనాయుడు, వైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్కి లెనిన్‌బాబు, పార్టీ రాష్ట్ర నాయకులు కె రామాంజనేయులు, నభిరసూల్, మున్సిపల్ కౌన్సిలర్ సుంకయ్య, పార్టీ సీనియర్ నాయకులు రాదాక్రిష్ణ, రవిమోహన్, షమీమ్‌బేగంలు తదితరులు హాజరయ్యారు. డోన్‌లో భారీ ర్యాలీ: పట్టణంలోని గెస్ట్ హైస్‌నుంచి ప్రారంభమైన ర్యాలీలో ఎర్రజెండా కార్యకర్తలు కదం తొక్కారు. పార్టీ పతాకాలను చేతబూని డప్పుడు కొడ్తూ చిందులు వేస్తూ విప్లవగీతాలను ఆలపిస్తూ వీదుల్లో నాట్యం చేసారు. ప్రజానాట్యమండలి కార్యకర్తలు సైతం వేదికపై గీతాలు ఆలపిస్తూ జనాన్ని చైతన్యవంతం చేసారు. **సంపదసృష్టిపై చంద్రబాబుపై సెటైర్లు: రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ** చంద్రబాబు అంతటి డ్రామా అర్టిస్టు బహుషా దేశంలో ఎక్కడ ఉండరని అన్నారు. అధికారంలో లేనప్పుడు ఒకలా, ఉన్నప్పుడు మరోలా మాట్లాడుతూ జనాన్ని మోసం చేయడం సిఎం కుర్చీలో కూర్చోవడం ఈయనకు పరిపాటి అయ్యిందని రామక్రిష్ణ ఎద్దేవా చేసారు. జగన్ హయాంలో మొత్తం రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని అప్పులమీద అప్పులు చేస్తున్నారని మరోసారి జగన్ వస్తే ఇక శ్రీలంక అవుతుందంటూ విమర్శించారన్నారు. ఇదే చివరి అవకాశం అన్నట్లు నోటికి వచ్చిన వాగ్దానాలు చేసాడని అన్నారు. ఇవన్నీ వాగ్దానాలకు అప్పులు చేయాలికాదా అని అప్పట్లో ప్రశ్నిస్తే తాను సంపద సృష్టించి అభివృద్ధి చేస్తానంటూ నక్కజిత్తుల ఉత్తమాటలు పలికి అధికారంలోకి తీరా వచ్చాక అంతా ఖాళీ చేసారని మాట్లాడ్డం దగాచేయడం కాదాయని ప్రశ్నించారు. కేవలం 5నెలల కాలంలో రెండుసార్లు విద్యుత్ చార్జీలను పెంచిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడేనని ఎద్దేవా చేసారు. అదీకూడా బహిరంగసభలో తాను అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచనని అంతేగాకుండా అవసరమైతే తగ్గిస్తానని నమ్మబలికి నేడు చేస్తున్నదేమిటి అని ప్రశ్నించారు ఆదానిగ్రూప్‌కు తొత్తుగా మారిపోయి కేంద్రంలోని అమిత్‌షా, మోదీలకు ఊడిగం చేస్తున్నారని ఇందుకు డిప్యూటీ సిఎం పవన్ తానా అంటే తందానా అంటూ ఎటువంటి పాలనా అనుభవం లేకుండా రోజుకో మాట మాట్లాడుతూ జనంలో పలచబడి పోతున్నాడన్నారు. అంబేద్కర్‌ను బిజిపినేతలు పార్లమెంట్ సాక్షిగా విమర్శిస్తే కనీసం పల్లెత్తుమాటనుకూడా మాట్లాడని చేతగాని దద్దమ్మలు మన రాష్ట్రానికి చెందిన పాలకులైన చంద్రబాబు, పవన్‌కల్యాన్, ప్రతిపక్షానికి చెందిన వైఎస్ జగన్‌లని తూర్పారబట్టారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రామాంజనేయులు, లెనిన్‌బాబు, నభిరసూల్, సుంకయ్య, రంగనాయుడు, రవిమోహన్, రాదాక్రిష్ణ, నారాయణ, షమీమ్‌బేగలు ప్రసంగించారు. అనంతరం పీర్టీ సీనియర్ నాయకులను శతజయంతి ఉత్సవాల సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జులేక, నక్కిబాలమ్మ, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం..

:- ఒకరోజు ముందే పింఛన్లు పంపిణీ

:- నరవ రమాకాంత్‌రెడ్డి



**పెద్దకడుబూరు, డిసెంబరు 31, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లులాంటివని వరుసగా నెలలు ఒకరోజు ముందేగానే పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో మాజీ ఎంపిపి శశిరేఖతో కలిసి లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. అలాగే బసలదొడ్డి గ్రామంలో మండల కన్వినర్ ఈరన్న పింఛన్లు పంపిణీ చేశారు. చిన్నకడుబూరు గ్రామంలో టిడిపి గ్రామ అధ్యక్షులు ఎంజి నరసన్న ఆద్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు. కంబదహాల్‌లో టిడిపి నాయకులు మునెప్ప, మురళీకృష్ణ నాయుడు ఆద్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి హయాంలో ఇచ్చే పింఛన్ల కన్నా తమ ప్రభుత్వ హయాంలోనే లబ్దిదారులకు పింఛన్లు సక్రమంగా అందిస్తున్నామన్నారు. గతంలో ప్రతినెలా పింఛన్ తీసుకోవాలని ఉండేదని ఇప్పుడు మూడు నెలలకోసారి మొత్తం మూడు నెలల పింఛన్ ఒకేసారి తీసుకునే సౌలభ్యం ప్రభుత్వం కల్పించిందన్నారు. లబ్దిదారులకు సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందిస్తున్నామని ఎవరైనా ఇంటి దగ్గరకు కాకుండ బయట పింఛన్లు ఇస్తే చర్యలు తప్పవన్నారు. సిఎం ఆదేశాల మేరకు ప్రతి సచివాలయ సిబ్బంది పింఛన్‌దారుల ఇంటి దగ్గరకు వెళ్లి పింఛన్లను పంపిణీ చేయాలన్నారు. ఎవరైనా అలా పింఛన పంపిణీ చేయకుంటే పింఛన్‌దారులు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌యార్డు నందు వడ్ల క్రయ విక్రయాలపై సమావేశం



**కర్నూలు అర్బన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** కర్నూలు మార్కెట్‌యార్డు కార్యాలయంలో మార్కెట్‌యార్డు నందు వడ్లు క్రయ విక్రయాలు జరపడానికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హామాలి యూనియన్ కాటదారుల యూనియన్ నాయకులతో సమావేశం మార్కెట్‌యార్డు కార్యదర్శి జయలక్ష్మి ఏర్పాటు చేశారు. ఈసమావేశం నందు వడ్లు క్రయ వి క్రయానికి సాధ్యసాధ్యాలపై చర్చించినట్లు తెలిపారు. ఈసమావేశంలో సూపర్‌వైజర్లు, యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

## కందుల కొనుగోలు కొరకు నమోదు చేసుకోవాలి

**కొత్తపల్లె, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్ నందు కందిపంట సాగుచేసిన రైతులందరు సంబంధిత రైతు సేవా కేంద్రం నందు కందుల కొనుగోలు కొరకు ముందస్తు నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె మహేష్ రైతులకు సూచించారు. ఆయన మంగళవారం మండలంలోని దుద్యాల మరియు కొక్కెరంచ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మినుము కందిలో పంటల్లో సరైన సస్యరక్షన పద్దతులు పాటించి పురుగు తెగుళ్ళను కాపాడుకోవాలన్నారు. సొసైటి బ్యాంకు నందు ఖాతా కలిగిన రైతులందరు అయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రం మరియు సచివాలయంలో తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పట్టుపరిశ్రమ శాఖ అధికారులు లింగమూర్తి, పశుసంవర్ధకశాఖ అధికారి సుబ్బలక్ష్మి, గ్రామసహాయకులు ఆశోక్, శేషులు పాల్గొన్నారు.

## కురువలను ఎస్‌సి జాబితాలో చేరిస్తే సహించం..!

:- తక్షణమే ఎస్‌సి జాబితా నుండి కురువలను తప్పించాలి..



**పెద్దకడుబూరు, డిసెంబరు 31, ప్రభాతవార్త:** కులగణన జాబితాలో మాదాసి-మాదారి కురువలను ఎస్‌సి జాబితాలో చేరిస్తే సహించమని, తక్షణమే వారిని కులగణన జాబితా నుండి తొలగించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆనంద్ చైతన్య, యువరాజ్, సతీష్, జమ్మన్న, చిన్న రాముడులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో స్థానిక తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌సి కులగణన జాబితా తప్పులతడకగా ఉందని దీనిని అధికారులు తక్షణమే సరిచేయాలన్నారు. మాదాసి-మాదారి కురువ పేరుతో గ్రామాల్లో ఎలాంటి సామాజిక వివక్షతకు గురికాని బిసి(బి) వరుస సంఖ్య 11లో ఉన్న కురువలు అక్రమంగా కుల ధృవీకరణ పత్రాలు పొంది ఎస్‌సి కులగణన జాబితాలో వారి పేర్లు నమోదు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. దీంతో ఎస్‌సి వర్గీకరణ నిర్వీర్యమై ఎస్‌సి 59ఉప కులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ శ్రీనాథ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించండి..!

:- హెబ్బటం సర్పంచ్ కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్



**హొళగుంద, డిసెంబరు 31, ప్రభాతవార్త:** గ్రామ ప్రజలు పంచాయతీ అభివృద్దికి తోడ్పాటు అందించాలని హెబ్బటం గ్రామ సర్పంచ్ కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌లు అన్నారు. మంగళవారం హెబ్బటం గ్రామంలోని సచివాలయంలో ఉప సర్పంచ్, వార్డు మెంబర్లతో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటిపై ప్రత్యేకంగా ప్రణాళికను ఏర్పాటు చేసుకుని గ్రామప్రజలకు శుద్దమైన తాగునీటిని అందించడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అలాగే గ్రామంలోని కురుకుంద రోడ్డు నూతన పైప్‌లైన్ హైస్కూల్ దగ్గర పైప్‌లైన్ లీకేజీలపై ప్రత్యేక దృష్టి సారించి నూతన వాల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే ఎస్‌డబ్ల్యూపిసి సెంటర్‌ను ఏర్పాటు చేసి గ్రామంలో తడి, పొడి చెత్తను సేకరించేందుకు 7మందిని ఏర్పాటు చేస్తున్నామని వారికి 15వ ఆర్థిక సంఘం నిధులలో ఒక్కొక్కరికి రూ.6వేలు వేతనం ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే స్వర్ణగ్రామ పంచాయతీలో 883ఇళ్లను పంచాయతీ రికార్డులో చేర్చి జనవరి 1 నుండి మార్చిలోపు పన్నులు వసూలు చేసే కార్యక్రమం చేపడతామన్నారు. అలాగే నాన్‌ట్యాక్స్ కొళాయిలు కూడా ఆన్‌లైన్‌లో ఎక్కించి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామప్రజలు పంచాయతీకి సహకరిస్తే ఒక ఎలక్ట్రిషన్, ఒకఅటెండర్, ఒక బిల్ కలెక్టర్‌ను నియమించి అత్యావసర సమయాల్లో వారితో పనలు చేపడతామన్నారు. అలాగే సర్పంచ్ కృష్ణవేణి పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నరసప్ప, సవారప్ప, వార్డుమెంబర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు దస్తులు పంపిణి

**కర్నూలు మున్సిపల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** నూతన సంవత్సరం సందర్భంగా నగరపాలక పారిశుద్ధ్య ఇంజనీరింగ్ విభాగాల రెగ్యులర్ కార్మిక సిబ్బందికి మూడ జతల వస్త్రాలు, మూడు టవాళ్లు, 2 జతల చెప్పులు కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అందజేశారు. మంగళవారం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోని శానిటేషన్ డివిజన్ కార్యాలయంలో పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్మికుల అభ్యున్నతికి నగర పాలక ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అందులో భాగంగానే ప్రతి ఏడాది కార్మికులకు వస్త్రాలు, టవళ్లు, చెప్పులు తదితర వాటిని పంపిణి చేయడం జరుగుతుందన్నారు. కార్య క్రమంలో ఆరోగ్య అధికారి కె విశ్వేశ్వర్‌రెడ్డి, స్టాండింగ్ కమిటీ సభ్యుడు యూనుష్, కార్పొరేటర్లు పరమేష్, ఫరాజ్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## లారీ,స్కూటర్ ఢీ..వ్యక్తికి గాయాలు



**పరమాన్‌దొడ్డి(మంత్రాలయం), డిసెంబర్ 31, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని పరమాన్‌దొడ్డి గ్రామంవద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓవ్యక్తి గాయాల పాలయ్యాడు. వివరాల మేరకు పెద్దకడబూరు మండలం కల్లుకుంట గ్రామానికి చెందిన బోయ శ్రీనివాసులు తనభార్య గ్రామమైన రచ్చుమర్రి గ్రామంనుండి స్కూటర్‌పై తమ గ్రామానికి బయలుదేరాడు. పరమాన్‌దొడ్డి గ్రామంవద్ద వెళుతుండగా ఆదోని నుండి రాయచూరుకు వెళుతున్న లారీ స్కూటర్‌ను బలంగా ఢీకొంది. ఈ సంఘటనలో బోయ శ్రీనివాసులు తీవ్రంగా గాయపడ్డాడు. సమాచార ం తెలుసుకున్న మాధవరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగి తీరును పరిశీలించారు. వివరాలు సేకరించారు. గాయపడ్డ వ్యక్తిని మెరుగైన వైద్యం నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మాధవరం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## శాతం పెన్షన్ల పంపిణి

**రుద్రవరం, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** మండలంలోని పెన్షన్ లబ్దిదారులకు 95.37 శాతం పంపిణి చేసినట్లు ఎంపీడిఓ భాగ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం మండలంలోని ఎర్రగుడిదిన్నె గ్రామంలో పెన్షన్ నగదు పంపిణిని ఆమె పరిశీలించి లబ్దిదారులకు స్వయంగా అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని పెన్షన్ లబ్దిదారులకు మొదటి రోజు 95 శాతం పూర్తిచేయడం జరిగిందని మిగిలిన పెన్షన్లు మరసటి దినం అందించడం జరుగుతుందన్నారు. ఈమె వెంట కార్యదర్శి మహేష్‌బాబు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## చంద్రబాబుతోనే సంక్షేమ అభివృద్ధి



**కొత్తపల్లె, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** చంద్రబాబుతోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మౌలాన ముస్తాక్ అహమ్మద్ అన్నారు. ఆయన మంగళవారం తన స్వగ్రామమైన మండలంలోని ముసలమడుగు గ్రామంలో పెన్షన్లు పంపిణి చేశారు. ఒక్కరోజు ముందుగా పెన్షన్ ఇచ్చి అవ్వా తాతలకు భరోసా ఇచ్చిన ఘనత చంద్రబాబుదే అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం అన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే పల్లె పండుగ పేరుతో గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు రహింఖాన్, షఫిఉల్లా, కద్దూష్‌బాష తదతరులు పాల్గొన్నారు.

## ఫ్యాక్షన్‌ను మేము ఏనాడు ప్రోత్సహించలేదు-జిల్లాతెదేపా నాయకులు యం.సుబ్బరాయుడు



**వెల్దుర్తి, డిసెంబర్31, ప్రభాతవార్త:** ఫ్యాక్షన్‌ను మేము ఏనాడు ప్రోత్సహించలేదని మీ హాయంలోనే ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించారని జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో మంగళవారం ఆయన మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ. బలరాంగౌడ్, యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో ఎన్నికల ఫలితాల అనంతరం తెదేపా నాయకులు గిరినాథ్‌చౌదరి హత్యజరిగాక జరిగిన పరిణామాలపై కర్నూలు నగరంలో మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కంగాటిశ్రీదేవి, ఎస్సీ సెల్ రాష్ట్రనాయకులు జిల్లా ఎస్పీని కలిసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడిన మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. దళితులకు అన్యాయం జరిగిందని అన్నారన్నారు. మీ ప్రభుత్వ హాయంలోనే దళితుల భూములు లాక్కోలేదా అన్నారు. ఎవరి ప్రోత్సాహంతో ఈ హత్య జరిగిందన్నారు. దీని వెనుక ఎవరున్నారన్నది మండలం అంతా తెలుసన్నారు. బిసి నాయకులను తుద ముట్టించింది నిజం కాదా అన్నారు. తామేమైనా గ్రామం విడిచి వెళ్లమన్నామా అన్నారు. హత్యతో సంబంధం ఉన్న ఒదున భయంతో గ్రామం వదిలి వెళ్లారా కాని తాము బహిష్కరించలేదన్నారు. తెదేపా ప్రభుత్వం వచ్చాక ఏనాడైనా వైకాపా నాయకులపై కేసులు పెట్టించామా అన్నారు. హత్య సంబంధీకుల ఇళ్లు, పొలాలు, మూగజీవాలను తాము ఏమైనా చేశామా అని ఆయన ప్రశ్నించారు. మండలం ప్రశాంతంగా ఉందని పచ్చని గ్రామాల్లో చిచ్చుపెట్ట వద్దన్నారు. రామళ్లకోటలో తెదేపాకు చెందిన ఓ నాయకున్ని వైకాపా నాయకులు ప్రోత్సహించి గొడవలను సృష్టిస్తున్నారన్నారు. మండలంలో పచ్చని గ్రామాల్లో చిచ్చుపెట్టడానికి ప్రయత్నిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడుతో నాయకులు టి.ఇ.బలరాంగౌడ్, బొమ్మన రమాకాంత్‌రెడ్డి, రామక్రిష్ణఆచారి, మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్, యం.బజారు,

## డీఎంహెచ్‌ఓగా పదోన్నతి పొందిన డా.బాలమురళీకృష్ణ

- డాక్టర్ బాలమురళీకృష్ణ సేవలు మరువలేనివి




**ఆదోనిటౌన్, డిసెంబర్31, ప్రభాతవార్త;** డీఎంహెచ్‌ఓగా పదోన్నతిపై వెళ్తున్న డాక్టర్ బాలమురళీకృష్ణను డాక్టర్ షేకున్‌భాను, ఎంపీహెచ్‌ఎస్ బాబురాజు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. డాక్టర్ బాలమురళీకృష్ణ టీబీ యూనిట్‌లో పనిచేస్తున్నరు. పదోన్నతిపై శ్రీకాకుళంకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్‌లు, ఏఎన్ఎంలు, టీబీ యూనిట్ సిబ్బంది, డాక్టర్‌లు, బదినేహాల్ ఆస్పత్రి డాక్టర్‌ల చేతులమీదుగా పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు డాక్టర్ బాలమురళీకృష్ణ చేసిన సేవలను కొనియాడారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు బాలమురళీకృష్ణ ఎంతగానో కృషి చేశాడన్నారు. ఆయన పదోన్నతి పొందడం సంతోషంగా ఉందన్నారు.

## విద్యార్థులు మెదడు పనితీరును పెంచుకోవాలి -రిటైర్డ్ ఐజీ మహమ్మద్ ఇక్బాల్

**గోనెగండ్ల డిసెంబరు 31 ప్రభాతవార్త :** విద్యార్థులు టెక్నాలజిని ఎక్కువగా వడకుండా మెదడుకు పని ఎక్కువగా పెట్టాలని దీనివల్ల విద్యార్థులలో మానసిక శక్తి, జ్ఞాపక శక్తి పెరుగుతాయని రాయలసీమ రెంజ్ రిటైర్డ్ ఐజీ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలను ప్రాంగణంను ఆయన పరిశీలించారు. నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లను తొలిగించాలని పాఠశాల ఆవరణంలో ఉన్న రాళ్లను తీసివేయాలని కోరారు. మన ఊరు మన స్కూలు, మన గ్రౌండ్‌ను శుభ్రంగా మొక్కలు పేరుకుపోయిన ప్రాంతంను ఆయన పరిశీలించారు. రోగుల కోసం పిచ్చి మొక్కలను క్లీన్ చేసి సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం మోడల్ స్కూల్‌ను ఆయన స ందర్శించారు. అక్కడ నీటి ట్యాంక్‌లకు గ్రిల్ చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. క్రీడాకారులకు అన్నివిధాల సహాయ సహాకారం అందిస్తామని తెలిపారు. మోడల్ స్కూల్‌లో సమస్యలు ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. ఫేస్ బుక్‌కు, ఫోన్‌లకు, ట్యాబ్‌లకు విద్యార్థులు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నీలకంఠ ,ప్రిన్సిపల్ షహిన పర్విన్, గౌస్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలి



**గడివేముల, డిసెంబర్31, ప్రభాతవార్త;** మండలంలోని దుర్వేసి గ్రామంలో మంగళవారంనాడు నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం, రెవెన్యూ సదస్సులో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలోని లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. రెవెన్యూ అధికారులతో కలిసి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక రోజు ముందుగానే పింఛన్లను పంపిణీ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పింఛన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామస్థాయిలో మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, దుర్వేసి కృష్ణయాదవ్, శ్రీనివాసయాదవ్, పోతిరెడ్డి రామకృష్ణారెడ్డి, మండల తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీఓ వాసుదేవగుప్తా, సంబంధిత ప్రభుత్వ అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్వరలో విద్యుత్ సరఫరా అందిస్తాం



**కొత్తపల్లె, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** మండలంలోని జానాల గూడెంకు విద్యుత సరఫరా త్వరలో అందిస్తామని విద్యుత్‌శాఖ ఎస్‌ఈ సుధాకర్‌కుమార్ సూచించారు. ఆయన మంగళవారం మండలంలోని సంగమేశ్వరం, సిద్దేశ్వరం, బలపాలతిప్ప, జానాలగూడెం గ్రామాలను సందర్శించారు. ముందుగా నూతనంగా ఏర్పాటుచేసిన విద్యుత్ లైన్లను పరిశీలించారు. ఏమైనా సమస్యలున్నాయా అని అరాతీశారు. ఇంకా విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేసుకోని వారు త్వరగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంగమేశ్వర ం నుంచి జానాలగూడెం వరకు 7 కిలోమీటర్ల మేర 96 లక్షల వ్యయంతో నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇకపై ఈగ్రామాలకు విద్యుత్ సమస్యలు తీరనున్నాయన్నారు. ఈకార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఈఈ జయశంకర్, డిఈ రామసుబ్రమణ్యం, ఎఈ అబ్దుల్ అజీజ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫామాయిల్ సాగుతో రైతుల అభివృద్ధి

**కొత్తపల్లె, డిసెంబర్ 31: ప్రభాతవార్త:** ఫామాయిల్‌సాగుతోనే రైతుల అభివృద్ధి సాధ్యమని ఎంపీడిఓ మేరి సూచించారు. ఆమె మంగళవారం మండలంలోని ఎదురుపాడు గ్రా మ శివారులోసాగుచేసిన పామాల్ పంటను ఉపాధి హామి ఏపీఓ హరికృష్ణతో కలిసి పరిశీలించారు. అదేవిధంగా గోకులం షెడ్ల నిర్మాణాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అయా గ్రామాల్లోని రైతులు ఫామాయిల్ సాగుకు ముందుకు రావాలన్నారు. ఫామాయిల్ సాగు ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చన్నారు. అదేవిధంగా గోకులం షెడ్‌లను త్వరలో రైతులకు అందుబాటులోకి వచ్చేవిధంగా చర్యలు తీసుకొని నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు.

## ప్రజలు సంవత్సర శుభాకాంక్షలు

-టిడిపి నంద్యాల పార్లమెంటు వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య



**బనగానపల్లె రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గంలోని తెదేపా నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు బీసీ కుటుంబ అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలను టిడిపి నంద్యాల వాణిజ్యవిభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. అలాగే ఈనూతన సంవత్సర అరంబాన్ని ప్లాస్టిక్ రహితంగా జరపుకోవాలని సూచించారు. అదేవిధంగా ఈనూతన సంవత్సరంలో ప్రజలందరు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని రైతన్నలు పండించిన పంటలు సమృద్ధిగా దిగుబడి రావాలని, పాడిపంటలు సంవృద్దిగా ఉండాలని శీనయ్య అకాంక్షించారు.

## బదిలీలు సర్వసాధారణం



**కొత్తపల్లె, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** ప్రతి ఉద్యోగికి బదిలీలు సర్వసాధారణమని కొత్తపల్లె ఎస్‌ఐ కేశవ సూచించారు. మంగళవారం స్థానికపోలీస్‌స్టేషన్‌లో బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్ హరినాథ్‌ను సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగికి బదిలీలు సర్వసాధారణమని స్థానిక స్టేషన్‌లో హరినాథ్ మూడు సంవత్సరాలకు పైగా ప్రజలకు సేవలు అందించారన్నారు. విధుల్లో నిబద్దతతో పనిచేస్తే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. హరినాథ్ సాధారణ బదిలీల్లో భాగంగా కొత్తపల్లి నుండి నంద్యాల వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారన్నారు. ఆయనను తోటి సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఏఎస్‌ఐ బాబాఫకృద్దిన్, హెడ్‌కానిస్టేబుల్ శేషారాంసింగ్, రవీంద్ర, సిబ్బంది మల్లిఖార్జున, ప్రసాద్ నాయక్, మల్లిఖార్జునగౌడ్, శోభన్, అశ్వక్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు అన్యాయం జరిగిందనడం సమంజసం కాదు



**వెల్దుర్తి, డిసెంబర్31, ప్రభాతవార్త:** మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో దళితులకు అన్యాయం జరిగిందని మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కంగాటిశ్రీదేవిలు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడడం సమంజసం కాదని గ్రామ దళితులు లక్ష్మన్న, తిరుమలేష్, జమ్మన్న, శ్రీనివాసులు, సునీల్ ,డేవిడ్‌తో పాటు మరికొందరు అన్నారు. మండలంలోని బొమ్మిరెడ్డిపల్లిలో మంగళవారం దళితవాడలో దళిత కుటుంబీకులు పాత్రికేయులతో మాట్లాడారు. తమ గ్రామంలో తెదేపా నాయకుని హత్యకు సంబంధించిన వారు గొ ర్రెలు కాపుకుంటూ జీవనం చేసుకునేవారన్నారు. అలాంటి వారిని రాజకీయంగా లబ్దిపొందేందుకు ప్రోత్సహించి హతుడిని రెచ్చగొట్టి దళిత కాలనీకి రప్పించి హత్య చేయించడం జరిగిందన్నారు. దాదాపు 42 సంవత్సరాల కిందటి నుంచి బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో రాజకీయంగా ఎలాంటి గొడవలు లేవన్నారు. అదే మీ గ్రామంలోకి కెఇ ప్రభాకర్, కెఇ శ్యాంబాబు రాకుండా గత ప్రభుత్వాలలో ఆంక్షలు విధించడం నిజంకాదా అన్నారు. మా గ్రామంలో తెదేపా నాయకులు అభివృద్ధి పనులు చేశారన్నారు. వారి కుటుంబం గొడవలు పెట్టేది కాదన్నారు. రాజకీయంగా వారి కార్యకలాపాలు చేసుకుంటూ ఉంటుందన్నారు. హత్యకేసు ముద్దాయిలు ఆస్తులు ఎవరు ధ్వంసం చేయలేదన్నారు. మా గ్రామ ప్రజలందరు ప్రశాంతత కోరుకుంటున్నామన్నారు.

## వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహకారం

-రూ.20 వేలు విలువచేసే చెక్కులు అందజేసిన టంగుటూరి శీనయ్య, పక్కీరారెడ్డి



**బనగానపల్లె రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** వసుధ ఫౌండేషన్ చైర మ్న్ మంజన వెంకటరామరాజు సేవలు చిరస్మరణీయమని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టిడిపి నంద్యాల పార్లమెంటు వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరు శీనయ్య పేర్కొన్నారు. అదేవిధంగా వసుధ ఫౌండేషన్ సహాకారంతో అనారోగ్యానికి గురైన ఏదైనా ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకునే స్థోమతలేని నిరుపేదలకు ఆర్థికసాయం అందజేయడం జరుగుతుందన్నారు. తాజాగా మంగళవారం బనగానపల్లె పట్టణంలోని స్థానిక టంగుటూరి శీనయ్య కార్యాలయం నందు రూ.20 వేలు విలువచేసే చెక్కులను టంగుటూరి శీనయ్య ఆద్వర్యంలో రిటైర్డు హెచ్ఎం ఐఎన్ పక్కీరారెడ్డి పంపిణి చేశారు. ఇందులో భాగంగా కొమ్ము రామమద్దిలేటి మరియు బనగానపల్లె పట్టణానికి చెందిన మరో వ్యక్తికి రూ.20 వేల చెక్కును పక్కీరారెడ్డి, టీచర్ నాగరాజు చేతుల మీదుగా పంపిణి చేశారు. లబ్ధిపొందిన వ్యక్తులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న తమకు వసుధ ఫౌండేషన్ ద్వారా ఆర్థికసాయం అందించిన టంగుటూరి శీనయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మీరాపురం బత్తుల భాస్కర్‌రెడ్డి యాగంటిపల్లె మల్లేశ్వర్‌రెడ్డి, టీచర్ ప్రతాప్, యనకండ్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించేందుకు రెవిన్యూసదస్సులు

**కొత్తపల్లె, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** దీర్ఘకాలిక రెవిన్యూ సమస్యలు పరిష్కరించేందుకే రెవిన్యూసదస్సులు నిర్వహిస్తున్నట్లు తహాశీల్దార్ ఉమా రాణి అన్నారు. ఆమె మంగళవారం మండలంలోని ఎదురుపాడు గ్రామం నందు గ్రామ సర్పంచ్ షేక్ నాజియా ఆధ్వర్యంలో గ్రామ రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈరెవిన్యూ సదస్సులో రైతుల నుండి 8 వినతులు వచ్చాయని ఆమె సూచించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలు రూపుమాపేందుకు రెవిన్యూ సదస్సు ఎంతగానో తోడ్పాటు ఇస్తాయన్నారు. అందులో భాగంగా గ్రామంలో సర్వేకోసం 1, అన్‌లైన్ సమస్య కోసం 4, చుక్కలభూముల జాబితా నుండి తొలగించాలని 3, కోరుతూ రైతులు వినతులు చేసుకున్నారన్నారు. వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. ఈకార్య క్రమంలో ఎంపీడిఓ మేరి, మండల సర్వేరు అనుషారాణి, గ్రామ విఆర్వో ఆశోక్, వేణుగోపాల్, రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు వైద్య పరీక్షలు



నందికొట్కూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త: పట్టణంలోని 27వ అంగన్వాడీ కేంద్రంలో ఆర్‌బిఎస్ కార్యక్రమంలో భాగంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్. గాయత్రి సందర్శించి చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు, మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో మ్యామ్, శ్యామ్, ఎం.ఎస్.ఎస్ఎస్ బరువు మరియు ఎత్తు తక్కువ ఉన్న చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు చేసి చిన్నారుల పట్ల తల్లులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్‌వైజర్ ఆశీర్వాదమ్మ, అంగన్వాడీ కార్యకర్త జి.పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజులో 65 లక్షల మందికి పెన్షన్ల పంపిణి



**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజులో 65 లక్షల మందికి రూ.2730 కోట్లు పింఛన్లు కోసం చేసి రాష్ట్ర ప్రజలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శబాష్ అనిపించుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ బీసీ యాదవ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వర్‌రావు యాదవ్ పేర్కొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణి చేయడం ఆనందకరంగా ఉందన్నారు. మంగళవారం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి ఆధ్వర్యంలో 31వ వార్డు నందు సచివాలయ సిబ్బంది హెల్త్ ఇన్‌స్పెక్టర్ టిడిపి నాయకులు శైలజ, టిడిపి బిసి యాదవ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వర్‌రావు యాదవ్‌లు పింఛన్ల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాఘవేంద్రనగర్‌లోని సరస్వతీ భర్త చనిపోతే ఒక్కనెలలోనే పెన్షన్ మంజూరు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే సాధ్యమన్నారు. రూ.200 పెన్షన్ నుండి రూ.2 వేలకు, రూ.2,000 నుండి రూ.4,000లకు పెన్షన్లు పెంచి అవ్వతాతలకు, వికలాంగులకు, వితంతువులకు ఒంటరి మహిళలకు నేనున్నాంటూ భోరోసా ఇచ్చి అందరితో శబాష్ అనిపించుకున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడకే దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## పిఆర్‌టియు ఎపి 2025 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి**



**ఆత్మకూరు, డిసెంబర్31,ప్రభాతవార్త:** పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం నాయకులు విద్యాభివృద్ధికి తోడ్పడాలని నంద్యాల జిల్లా కలెక్టర్ గణియా రాజాకుమారి, శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిలు అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో పిఆర్‌టియు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్‌బాష ఆధ్వర్యంలో పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం 2025 డైరీ, క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ గణియా రాజాకుమారి, ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి, ఆర్‌డిఓ నాగజ్యోతి, తహశీల్దార్ రత్నరాధిక, డిఎస్పీ రామాంజి నాయక్, ఎంపిడిఓ మోహన్‌కుమార్, మండల విద్యాశాఖ అధికారి బాలాజినాయక్, మండల అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర నాయకులు సయ్యద్ ఇబ్రహీం, నూర్‌మహ్మద్, దామరేకుల రవి, హుసేన్‌సాహెబ్, జిల్లా నాయకులు చంద్రశేఖర్, ప్రసాద్‌రావు, ఆత్మకూరు, కొత్తపల్లి, పాములపాడు, వెలుగోడు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు సి.ప్రదీప్‌కుమార్, హనుమంతు, సయ్యద్ కలిముల్లా, శ్రీనివాసులు, మదన్‌మోహన్‌రెడ్డి, హరినాద్ బాబు, మన్సూర్, మొహిద్దిన్, అబ్దుల్ అహద్, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తా

**– జిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శి లాయర్ ప్రభాకర్**



**కోడుమూరు,డిసెంబర్ 31, ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవంను తీసుకువస్తానని జిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శి లాయర్ ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడంలో భాగంగా పార్టీ కార్యవర్గంలో పలు మారు ్పలు తీసుకువచ్చింది. ఇందులో భాగంగా వైకాపా పార్టీ ఆవిర్భావం నుంచి పని చేసిన లాయర్ ప్రభాకర్ సేవలను గుర్తించి నేడు రాష్ట్ర వైకాపా కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా లాయర్ ప్రభాకర్‌ను ఎంపిక చేసింది. ఈ మేరకు ఆయన మంగళవారం జిల్లా వైకాపా అధ్యక్షులు ఎస్వీ మోహన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసారు. అంతే గాక జిల్లా స్థాయి పార్టీ కమిటిలో గుర్తింపును కల్పించిన రాష్ట్ర వైకాపా అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి,రాష్ట్ర పార్టీ నేతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై పార్టీ పెట్టిన బాధ్యతను వొమ్ము చేయనన్నారు. వచ్చే ఐదేళ్లలో వైకాపా పార్టీని జిల్లా వ్యాప్తంగా పటిష్టవంతం చేసి తిరిగి వైకాపా ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అలాగే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా వైకాపా పార్టీ అన్ని చోట్ల ప్రాతినిధ్యం వహించేందుకు పార్టీ శ్రేణులతో మమేకం చేసుకొని స్థానిక పోరుకు సిద్ధం అవుతామని వివరించారు.

## పంట మార్పిడితో అధిక దిగుబడులు




**రుద్రవరం, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** వ్యవసాయ రైతులు పంట మార్పిడిలతో వ్యవసాయం చేస్తే అధిగ దిగుబడులు సాధించుకోవచ ్చని వ్యవసాయ సహాయ సంచాలకులు రాంమోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిదిలోని పెద్ద కంబలూరులో మండల వ్యవసాయ అధికారి నాగేంద్ర ప్రసాద్ ఆద్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి చేసుకోవాలని తద్వారా అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. భూ సార పరీక్షల అధారంగా రసాయన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులు తగ్గి నికర ఆదాయాలు సాధించవచ్చని తెలిపారు. ప్రతి రైతు ఒక ఎకరాకు కనీసం 4 నుంచి 10 టన్నులు పశువుల ఎరువు పొలాలకు వేయడం వల్ల భౌతికమార్పులు జరిగి సూక్ష్మపోషకాలు అందుబాటులోకి వచ్చి అధిక దిగుబడులు సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. రబీలో సాగుచేసిన పంటల భీమా చేసుకోవాల్సిన రైతులు కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి రాజు, షహిమా తబుస్సుం, గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ నవీన్‌కుమార్‌రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

## పించనుదారుల కళ్లలో అనందం చూడటానికే ఒక రోజు ముందు పించనులు



**కోవెలకుంట్ల, డిశంబరు 31,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న పించన్‌దారులు కళ్లలో నూతన సంవత్సర అనందము చూడటానికే ఒక రోజుముం దుగనే పించనులు పంపినీ చేశామని తెలుగు దేశంపార్టి రాష్ట్రకార్యదరి ్శ గడ్డంరామకృష్ణాఫరెడ్డి అన్నారు. మంగళవారము సంతపేటలో పించను పమ్పిణీ చేసే సిబ్బందితోకలిసి గడ ం రామకృష్ణారెడ్డి పించనులను పంపినీ చేశారు. ఈసందర్బము అయన మాట్లాడుతూ నూతన సంవత్సర కాంతులు అందరితో పాటు పించనుదారులు చూడాలనే సంకత్పముతో మా ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఒక రోజు ముందుగనే పంచనులు అందించారని చెప్పారు.


## ఉచిత క్రీడా శిక్షణ శిభిరాలను సద్వినియోగం చేసుకోండి

**నేషనల్ వాలీబాల్ కోచ్ అజ్గార్ అలి, ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్‌మున్నా**



**ఆత్మకూరు, డిసెంబర్31,ప్రభాతవార్త:** ఉచిత క్రీడా శిక్షణ శిభిరాలను శ్రీశైలం నియోజకవర్గ క్రీడాకారులు సద్విని యోగం చేసుకోవాలని నేషనల్ వాలీబాల్ కోచ్ అజ్గార్ అలి, ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్‌మున్నా తెలిపారు. పట్టణంలో ప్రభుత్వ హైస్కూలు నుంచి నంద్యాల టర్నింగ్ వరకు క్రీడాకారులతో, విద్యార్థులతో కలసి క్రీడా శిక్షణ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో ఆత్మకూరు పట్టణంలోని స్టేడియంలో నూతన సంవత్సరం పురస్కరించుకొని 7 రకాల క్రీడలకు ఉచిత శిక్షణ ఇస్తున్నామన్నారు. వాలీబాల్,కబడ్డీ,ఖోఖ,బాల్‌బ్యాట్మింటన్, తైక్వాండో, బాక్సింగ్, షటీల్ క్రీడలకు ఉచిత శిక్షణ ఇస్తున్నామని, ఉచిత వసతి కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో గౌరవ అధ్యక్షులు నాయబ్ సయ్యద్, అసదుల్లా, ఖాజాహుసేన్, సామన్న, వ్యాయమ ఉపాధ్యాయులుశంకర్, దేవానంద్, శివకుమార్, ఖాజా, మహెబుబ్, టైగర్ బాబు, ప్రభుత్వ హైస్కూలు విద్యార్థులు, పద్మావతి హైస్కూలు, చైతన్య హైస్కూలు, బాలికల హైస్కూలు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ స్పేర్



**దేవనకొండ, డిసెంబరు 31,ప్రభాతవార్త:** మండల స్థాయి సైన్స్ స్పేర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వై మద్దిలేటి ఆద్వర్యంలో మంగళవారం కుంకనూరు కెజిబివి, తెర్నేకల్, పి కోటకొండ, దేవనకొండ జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి విద్యార్థినీ, విద్యార్థులు వైజ్ఞానిక ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించారు. అందులో జిల్లా పరిషత్ హైస్కూల్ తెర్నేకల్ విద్యార్థులు తయారు చేసిన 'అబ్‌స్టేడ్-ఎవైడింగ్ రోబోట్' ప్రధాన ఆకర్షణగా మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవనకొండ విద్యార్థులు తయారు చేసిన బయోడీగ్రేడబుల్ ప్లేట్స్ అండ్‌కప్స్ ఆకర్షణగా నిలిచాయి. అలాగే కుంకనూరు జడ్‌పిహెచ్‌ఎస్ నుండి బేబిప్రెజెన్స్ డిటెక్టర్ మరియు వార్నింగ్ సిస్టమ్, ప్రాజెక్టులు ఆకర ్షణగా నిలిచాయి. వీరు జిల్లా స్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటారని తెలిపారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనకు దేవనకొండ ఎంఈఓ-2 నిర్మలదేవి సందర్శించి విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో శిలవలక్ష్మి, ఉస్మాన్, వీరేశప్ప, కెజియ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి



**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** ఏఐవైఎఫ్ రాష్ట్ర 22వ మహాసభను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్కీ లెనిన్ బాబు అనా ్నరు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వం అమరావతిని ఫ్రీజోన్‌గా ప్రకటించాలన్నారు. ప్రపంచంలోనే అత్యధికంగా యువత వున్న దేశమైన భారతదేశంలో అధికారంలో వున్న బిజెపి ప్రభుత్వం యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించడంలో విఫలం చెందిందన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలిస్తామని హామి ఇచ్చి అధికారంలోకి బిజెపి ప్రభుత్వం ఉద్యోగాలు అడిగితే పకోడిలు, బజ్జిల బండ్లు పెట్టుకోవాలని సలహా ఇవ్వడం దుర్మార్గమన్నారు. విభజన సమయంలో ఇచ్చినహామిలను అమలు చేయకుండా ఉత్తరాంధ్ర, రాయలసీమలకు ప్రత్యేక ప్యాకేజి ఇస్తామని చెప్పి నేటికి అమలు చేయలేదన్నారు. బిజెపి అనుసరిస్తున్న మతోన్మాదవిధానంకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 6 -9 వరకు జరిగే రాష్ట్ర మహాసభలను జయ ప్రదం చేయాలని లెనిన్ కోరారు. అనంతరం ఏఐవైఎఫ్ మహాసభల లోగోను మాజీ రాష్ట్ర నాయకులు జగన్నాధం అవిష్కరించారు. ఈసమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కారుమంచి , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, మాజీ జిల్లా సహాయ కార్యదర్శి జి చంద్రశేఖర్, సహాయ కార్యదర్శి సాబిర్‌బాషా, ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, బీసన్న తదితరులు పాల్గొనగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా లింగం బాబు ప్రకటించారు. అధ్యక్షులుగా శ్రీరాములు గౌడ్, ఉపాధ్యక్షులుగా రమేష్, హనుమేష్, కార్యదర్శిగా శ్రీనివాసులు, సహాయ కార్యదర్శులుగా బీసన్న, రాజీవ్, రాజు, షాబిర్‌బాషాతో పాటు 41 మంది జిల్లా సమితిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాలి



**కొత్తపల్లె, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** ప్రజలపై విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ కార్యకర్తలు ప్రజలను కదిలించి దశలవారిగా మరోవిదు ్యత్ పోరాటానికి సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి యేసురత్నం, మండల కార్యదర్శి స్వాములు పిలుపునిచ్చారు. మంగళవారం వారు సింగరాజుపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం సంజీవరాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం వేస్తున్న విద్యుత్ భారాలను వ్యతిరేకించిన టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చాక రూ.17 వేల కోట్ల విద్యుత్ భారాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై మోపనుంది. ట్రూ అఫ్ చార్జీలు, సబ్ చార్జీలు, కస్టమర్ చార్జీలు అంటూ పలు రకాల పేర్లతో వినియోగించిన విద్యుత్ బిల్లు కంటే రెట్టింపు బిల్లులు వసూలు చేస్తున్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆగమేఘాలపై స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారన్నారు ఈ విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ప్రజలను కదిలించి మరో విద్యుత్ పోరాటానికి సిద్దం కావాలని పిలుపునిచ్చారు. వరి రైతులకు పంటలు చేతికివచ్చినా గిట్టుబాటు లేక తీవ్రంగా నష్టపోతున్నారు. వరి బస్తా కనీసం రూ.1500లకు కూడ కొనడం లేదన్నారు. మినుముసాగుచేసిన రైతులు తుఫాన్‌ల ప్రభావంతో పూతరాలిపోయి తెగుళ్లసోకి పంటలన్ని పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రభుత్వం నష్టపోయిన పంటలకు క్రాప్ ఇన్స్‌రెన్స్ వర్తింపచేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు ఏసన్న, దినేష్, దాసు, జ్ఞానసూర్యుడు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు



**చిప్పగిరి, డిసెంబరు 31,ప్రభాతవార్త:** ఆదోని డివిజన్‌లో సహకార సంఘాల ఆధీనంలో ఉన్న స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని డివిజనల్ కోఆపరేషన్ అధికారి ఉమాదేవి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నేమకల్లు గ్రామాన్ని పర్యవేక్షించి, ఆ స్థానంలో రైతులకు ఉపయోగపడు వేర్ హౌస్ భవనాలు నిర్మించుటకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని డివిజనల్ కోఆపరేషన్ అధికారి ఉమాదేవి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సహకార సంఘం ప్రత్యేక అధికారి రామరాజు, బెల్డోన సహకార సంఘం సిఈఓ హరికృష్ణ ఆద్వర్యంలో నేమకల్లు గ్రామంలో ఉన్న సహకార సంఘం గోడను మరియు ఖాళీ స్థలమును పరిశీలించి కొలతలు వేయించారు. సహకార సంఘాల ఆధీనంలో ఉన్న ఖాళీ స్థలాలను ఎవరు ఆక్రమించిన చట్టరీత్య నేరమన్నారు. స్థలాలను ఆక్రమించిన వారిపై కోర్టు ద్వారా నోటీసులు ఇప్పించి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఖాళీ స్థలాలలో రైతు పండించిన ధాన్యమును నిల్వ ఉంచుకోవడానికి వేర్ హౌస్ భవనాలను నిర్మిస్తామన్నారు. గ్రామ సర్పంచ్ ప్రేమ్‌కుమార్, సొసైటీ జూనియర్ అసిస్టెంట్లు శ్రీకాంత్, లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం కులగణనలో చేసిన తప్పులను పరిగణలోకి తీసుకోవద్దు



**దేవనకొండ, డిసెంబరు 31,ప్రభాతవార్త:** గత ప్రభుత్వం కులగణనలో చేసిన తప్పులను పరిగణలోకి తీసుకోవద్దని సమతా సైనిక్‌దళ్ సైనికులు ఎరుకల వీరేష్, రామలక్ష్మణ్, వీరప్ప, గోపాల్, గంగన్నలు అన్నారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఓ 91ప్రకారం ఎస్‌సి సోషల్ ఆడిట్ పేరుతో గత ప్రభుత్వంలో వాలంటీర్స్‌తో సేకరించిన తప్పుతడకల గణన జాబితాను చట్టబద్ధం చేయుటకు ప్రస్తుత ప్రభుత్వం ఒన్‌మ్యాన్ కమీషన్ వేసి ప్రక్రియను మొదలు పెట్టిందన్నారు. సోషల్ ఆడిట్ పేరుతో ప్రస్తుతం సచివాలయాల్లో ప్రకటించిన ఎస్‌సి కులాల జాబితా పూర్తిగా అబద్దాలు, మాల కులం ఒకటే అయితే దాన్ని అనేక రకాలుగా నమోదు చేశారని మరియు ఓసి, బిసి కులాలు ఎస్‌సి బోగస్ కులాలుగా నమోదు చేసుకున్నారన్నారు. వీటిని ప్రకటించిన జాబితాను వెంటనే తొలగించాలన్నారు. ఎస్‌సి కులగణనలో తప్పుగా లెక్కలు తేల్చితే హైకోర్టుని ఆశ్రయిస్తామన్నారు. సూచికలో చూపించిన ఆదేశాలను కచ్చితంగా పాటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల వీరేష్, సహాయక కార్యదర్శి గంగన్న, రామ్‌లక్ష్మణ్, గోపాల్, వీరప్పలు పాల్గొన్నారు.

## ఎగ్జిబిషన్‌తో విధ్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందుతుంది

**:-మండల విద్యాధికారి మొయినుద్దీన్, రాగన్న**



**మంత్రాలయం, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** సైన్స్ ఎగ్జిబిషన్‌తో విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందుతుందని మండల విద్యాధికారులు మొయినుద్దీన్, రాగన్నలు అన్నారు. మంగళవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా జరిగింది. మంత్రాలయంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో తుంగభద్ర, ఖగ్గల్లు, సుంకేశ్వరి, రచ్చుమర్రి, చిలకలడోణ, వగరూరు, చెట్నహళ్ళి, శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, కెజిబివి, సూగూరు గ్రామాల హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. వర్కింగ్ మోడల్ రోబో విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు మాట్లాడుతూ క్రమం తప్పకుండా విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించాలన్నారు. వివిధ పాఠశాల విద్యార్థులు వివిధ రకాల సైన్స్ మోడల్స్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో వైష్ణవి ఇంగ్లీష్ మీడియం వారు నిర్వహించిన ఆటోమేటిక్ వాటర్ డిస్పెన సర్‌కు మొదటి బహుమతి లభించింది. తుంగభద్ర పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ వాటర్ కంట్రోలర్ ఇన్ అగ్రికల్చర్‌కు రెండవ బహుమతి లభించింది. మంత్రాలయం హైస్కూల్ విద్యార్థులు చేసిన రెయిన్ డిజాస్టర్‌కు మూడవ బహుమతి లభించింది. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం హంపయ్య, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, విఠోబారావు, సౌమ్య, రామకృష్ణ, శంకర్, ఈశ్వర్‌రెడ్డి, రాముడు, శ్రీనివాసులు, ఆశాలత, ప్రసన్నకుమారి, వరలక్ష్మి, సోనా, లక్ష్మీదేవి, అరుణాదేవి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా ఉపాధ్యక్షులుగా జిట్టా నాగేష్ యాదవ్



**తుగ్గలి, డిసెంబరు 31,ప్రభాతవార్త:** మండల పరిధిలోని జి ఎర్రగుడి గ్రామానికి చెందిన వైసిపి మండల కన్వీనర్ జిట్టా నాగేష్ యాదవ్‌కు జిల్లా వైసిపి ఉపాధ్యక్ష పదవిని ఇస్తూ వైసిపి కేంద్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా జిల్లా వైసిపి ఉపాధ్యక్షునిగా ఎన్నికైన జిట్టా నాగేష్ యాదవ్ మాట్లాడుతూ తనకు పదవి ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, పదవి రావడానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ, మండల వైసిపి నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే క్రమశిక్షణతో వైసిపి పార్టీ అభివృద్ధికి మరింత భాద్యతతో పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, సార్వత్రిక ఎన్నికలలో వైసిపి అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

## నందికొట్కూరు మార్కెట్‌యార్డు చైర్మన్‌గా వీరం ప్రసాదురెడ్డి ?

**నందికొట్కూరు, డిసెంబర్ 31,ప్రభాతార్త:** నందికొట్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా 10.బొల్లవరం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు వీరం ప్రసాద్‌రెడ్డి పేరును ఖరారు చేసినట్లుగా తెలిసింది. రాష్ట్రంలో అన్ని వ్యవసాయ మార్కెట్ యార్డులకు సంభంధించిన నూతన కమిటీల నియామకం సంక్రాంతి నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో నందికొట్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డు పదవిపై నియోజకవర్గంలో విస్తృతంగా చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలో నందికొట్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా మాజీ ఎంపిపి ప్రసాద్‌రెడ్డి పేరు దాదాపు ఖరారు అయినట్లుగా తెలిసింది. నియోజకవర్గంలో వివాద రహితుడిగా పేరు ఉండడంతో పాటు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వ్యక్తిగా పేరు ఉంది. దీనికి తోడు నియోజకర్గంలో టిడిపి నేతలైన మాండ్ర శివానందరెడ్డి, గౌరు వెంకటరెడ్డిలకు సన్నిహితుడుగా మెలగడంతో పాటు పార్టీ కార్యక్రమాలలో చురుకైన నాయకుడిగా ఉన్న ప్రసాద్‌రెడ్డికి మార్కెట్‌యార్డు చైర్మన్‌గా నియమించేందుకు పార్టీ అధిష్టానం మొగ్గు చూపడంపై ఆయన సన్నిహితుల్లో ఆనందం వ్యక్తం అవుతున్నది. విద్యావేత్త, రాజకీయ అనుభవం ఉన్న ప్రసాద్‌రెడ్డికి నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా తెలిసింది.

## 2025 రాష్ట్రోపాధ్యాయ క్యాలెండరు, డైరీ అవిస్కరణ

**కోవెలకుంట్ల, డిశంబరు 31,ప్రభాతవార్త:** రాష్ట్రోపాధ్యాయ సంఘం క్యాలెండరు, డైరీని యంఈఓలు, వెంకటరామిరెడ్డి రాజయ్య విడుదల చేశారు. స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద యస్‌టియూ మాజీ ప్రదాన కార్యదర్శి జివియస్‌ప్రసాదు నేతృత్వంలో ఈక్యాలెండరును అవిస్కరించారు.

## మాదాసి-మాదారి కురువలకు ఎస్‌సి సర్టిఫికేట్లు మంజూరు చేయరాదు..!



**పత్తికొండ, డిసెంబరు 31,ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిసిలైన మాదాసి-మాదారి కురువ కులస్తులకు ఎస్‌సి సర్టిఫికేట్లు మంజూరు చేయరాదని దళిత నాయకులు మహానంది, వసంత్‌కుమార్, బాలరాజు, సాయిరాం, నాగేంద్రలు అన్నారు. మంగళవారం ఆర్డీఓ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న కురువలను ఎస్‌సిలుగా పరిగణించడం దళితుల హక్కులకు హానికరమన్నారు. తక్షణమే ఈ ప్రక్రియను నిలిపివేయాలన్నారు. అలాగే అన్యాయంగా ఎస్‌సి సర్టిఫికేట్లు పొందిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్డ ీఓ భరత్‌నాయక్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ఎల్లప్ప, మధు, వెంకటరాముడు, భరత్, మల్లికార్జున, రామాంజనేయులు, పరమేష్, సురేంద్ర, పులికొండ, దేవేంద్రప్ప, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌డిఎస్ కిట్స్‌వల్ల పొలంలో తేమశాతం యథాతదంగా వుంటుంది

**- ఎస్‌డిప దాసు**



**పగిడ్యాల, డిశంబరు 31,ప్రభాతవార్త:** ఆర్‌డిఎస్ (రబీడ్రైసో యింగ్) కిట్స్‌వల్ల పొలంలో తేమశాతం యథాతదంగా వుంటుందనీ ఎస్‌డిప దాసు అన్నారు. మండల కేంద్రమైన పగిడ్యాలలో మంగళవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆర్‌డిఎస్ కిట్స్ తయారు చేయడం జరిగింది. ఒక్క కిట్‌లో 11రకాల విత్తనాలతో 13కేజీలు వచ్చేవిధంగా 50కిట్స్‌ను తయారు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌డిప దాసు మాట్లాడుతూ ఆర్‌డిఎస్ కిట్స్‌వల్ల పొలంలో తేమశాతం యథాతదంగా వుండటానికి భూమిని కప్పివుంచు తుందన్నారు. దీని వల్ల సూర్యరశ్మి నుండి భూమిని కాపాడు కోవడానికి సూక్ష్మజీవులు వృద్ధి చెందడానికి వీటిని పొలంలో వేయడం జరుగుతుందన్నారు. ఆర్‌డిఎస్ కిట్ ధర రూ. 1200లు వుంటుందనీ, రైతులకు అందుబాటులోప్రకృతి వ్యవసాయ సిబ్బంది దగ్గర ఉంచడం జరిగిందన్నారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ ఎస్‌డిప దాసు కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం కళావతి, ఎంటి అయ్యస్వామి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, విఓఏ, ఎస్‌జి హెచ్ సభ్యులు పాల్గొన్నారు.

## మెరిట్ స్కాలర్‌షిప్ మీన్స్‌కి ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎంపిక

**రు ద్రవరం, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఈఈఎంటి (రూ.45 వేల స్కాలర్‌షిప్ కొరకు) మెయిన్స్‌కు 7 మందికి ఎంపికకావడం జరిగిందని పాఠశాల ప్రిన్సి పాల్ సంగెపు నాగేశ్వర్‌రావు తెలిపారు. మంగళవారం ఆయన ప్రకటనలో తెలిపిన వివరాల మేరకు ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 7 మంది విద్యార్థులు స్వచ్ఛంద సంస్థ ఈఈఎంటి మెరిట్ స్కాలర్‌షిప్ ప్రిలిమ్స్ బాగరాసి మెయిన్స్‌కి ఎంపిక కావడం జరిగిందన్నారు. జనవరి 19న నిర్వహించే మెయిన్స్ పరీక్షకు విద్యార్థులు అర్హత సాధించడం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. పాఠశాలకే కాకుండా విద్యార్థుల తల్లిదండ్రులు కూడ ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. ఇలాంటి అవకాశాలను విద్యార్థులు క్రమశిక్షణతో పాటు విద్యలో రాణిస్తు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన మెయిన్స్‌కు ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు.

## ఘనంగా గ్రామదేవతకు పూజ కార్యక్రమాలు



**రుద్రవరం, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ నాగులవరం గ్రామంలో మంగళవారం గ్రామ దేవతకు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో గత 41 రోజుల క్రితం గ్రామదేవతకు నూతన గుడి నిర్మాణం చేపట్టి విగ్రహ ప్రతిష్ట 41 రోజులు పూర్తి అయిన సందర ్భంగా గ్రామ దేవతకు చలువదనం చేశారు. భక్తులు బోనాలతో మేళతాళాలతో గ్రామదేవతకు నైవేద్యం పెట్టి ఘనంగా పూజలు నిర్వహించారు. గ్రామ దేవతకు వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఆళ్లగడ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గంధం వీరరాఘవరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి భక్తి శ్రద్దలతో గ్రామదేవతకు పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

## అదికారులు సమన్వయంతో పనిచేయాలి




**క్రిష్ణగిరి, డిసెంబర్31,ప్రభాతవార్త:** అదికారులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్దికి కృషి చేయాలని మండల యం .పి.పి కంగాటి వెంకటరామిరెడ్డి, జెడ్.పి.టి.సి కె.యి సుభాషిణి అన్నారు. మంగళవారం మండల కార్యలయంలో మండల సర్వసభ్యసమావేశం యం.పి.డి.ఓ మెహాన్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సమావేశంనకు హాజరు కాలేనని అధికారులకు షోకా జ్ జారీ చేస్తామన్నారు. ఈ సమావేశంలో జెడ్.పి.టి.సి, యం.పి.పి మాట్లాడుతూ అధికా రులు సకాలంలో విధులకు హాజరు కావాలన్నారు. అదే అన్ని శాఖల అదికారులతో సమన్వయం చేసుకొని మండల అభివృద్దికి పాటుపడాలన్నారు. పనితీరు విధులకు హాజరు కా ని అదికారులపై చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో పనులు లేని వ్యవసాయ కూలీలకు పనులు కల్పించాలన్నారు. గ్రామాల్లో వేసేటువంటి సి.సి రోడ్లను నిబంధనలు ప్రకారం నాణ్యతో వేయాలని సూచించారు. విద్యాశాఖ అదికారులు పాఠశాలల పనితీరును పరిశీలించి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మెరుగుపడేలా చూడాలన్నారు. విద్యుత్‌శాఖ వారు రైతులకు నా ణ్యతమైన విద్యుత్‌ను అందేలా చేయాలని మోటరు కనెక్షన్ దరఖాస్తు చేసుకున్న రైతుల కు త్వరతగతిన సాక్షన్ చేయాలన్నారు. అన్ని శాఖల అదికారులు సమన్వయంతో పని చేసి మండలాన్ని అభివృద్ది పథంలో చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్ పంచాయితీరాజ్ ఏ.ఇ జాకీర్‌హుస్సేన్, వ్యవసాయశాఖ అదికారి వెంకటేశ్వర్లు, ట్రాన్స్‌కో ఏ.ఇ మద్దిలేటి, వెలుగు ఏ.పి.యమ్ మహేశు, ఉపాది ఏ.పి.ఓ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా.. పెన్షన్ల పంపిణీ

: జిల్లాలోని 2,39,818 పింఛనుదార్లకు రూ.102.83 కోట్ల రూపాయల పంపిణీ
: జనవరి 1న నూతన సంవత్సరం కావడంతో ఒకరోజు ముందే పెన్షన్ల పంపిణీ
: లబ్ధిదారుల ఇంటి వద్ద పెన్షన్లను అందజేసిన కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జిల్లాలో అర్హులైన 2 లక్షల 39 వేల 818 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.102.83 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం ఉదయం నగరంలోని జొహరాపురం రోడ్డు లక్ష్మీ గార్డెన్స్ లోని పూల సుబ్బయ్య నగర్ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద లక్ష్మీ దేవి కి వికలాంగ పెన్షన్, రామలక్ష్మి కి వితంతువు పెన్షన్, నాగమణి కి ఒంటరి మహిళా పెన్షన్లను వారి ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 1 వ తేది నూతన సంవత్సరం కావడంతో ప్రభుత్వం ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేపట్టిందన్నారు. విగిళి భరోసా పెన్షన్ పథకం ద్వారా పెన్షన్ల పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పెన్షన్ తీసుకుంటున్న కుటుంబ యాజమాని మరణిస్తే వెంటనే అతని భార్యకు వితంతువు పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు.. అందులో భాగంగా వికలాంగ పెన్షన్ తీసుకుంటున్న కురువ మన్యంకొండ అనే పెన్షన్ దారుడు నవంబర్ నెల 24వ తేదీన మృతి చెందగా 15 రోజులకే అతని భార్య కురువ రామలక్ష్మికి 4 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఈ రోజు రామలక్ష్మి కి వితంతువు పెన్షన్ ను అందజేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అనంతరం కాలనీలో నీటి సమస్య ఏమైనా ఉందా? అని కలెక్టర్ కాలనీవాసులను ఆరా తీశారు... త్రాగు నీరు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వస్తున్నాయని, నీరు చిన్నగా రావడం వల్ల, నీరు సరిపోవడం లేదని కాలనీవాసులు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు.. తాగునీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.. త్రాగునీటిని తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని కలెక్టర్ పంచాయతీ సెక్రటరీని ఆదేశించారు. అదే విధంగా త్రాగు నీటి ట్యాంకులను ఎప్పటికపుడు పరిశుభ్రం చేయాలని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. కాలనీలో కమ్యూనిటీ టాయిలెట్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, డిఆర్డిఎ పిడి శివ నాగలీల తదితరులు పాల్గొన్నారు..

# కుబ్రా షాది ఖానా పూన నిర్మాణం కొరకు 90 లక్షలు మంజూరు చేసిన.. రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫారుక్

**నంద్యాల డిసెంబర్ 31, ప్రభాతవార్త :** నంద్యాల పట్టణము సాయిబాబా నగర్ లో గల కుబ్రా షాది ఖానా తొలగించి పున నిర్మాణం కొరకు రాష్ట్ర న్యాయశాఖ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫారూఖ్ ఆదేశాల మేరకు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ని సబిహా పర్వీన్ జారీ చేశారని నంద్యాల జిల్లా ఇమాముల సంఘం జిల్లా అధ్యక్షుడు హాఫిజ్ అంజాద్బాషా సిద్ధిఖి తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి. ఫారూఖ్ చేతులు మీదుగా కోబ్రా షాది ఖానా పూర్ణ నిర్మాణం కొరకు మంజూరు చేసిన 90 లక్షల జీవో కాపీను అంజాద్బాషా సిద్ధికి అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మైనార్టీ సౌకర్య కొరకు సాయిబాబా నగర్ లో ప్రస్తుతం ఉన్న కుబ్రా షాదీ ఖాన్ ను తొలగించి పునర్నిర్మానం కొరుకు 90 లక్షలు మంజూరు చేయడం జరిగిందని, అవసరమైనచో 50 లక్షల మేరకు మంజూరు చేయుటకు సంసిద్ధమన్నారు. ఈ సందర్భంగా హాఫిజ్ అంజద్ భాషసిద్ధిఖి మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమం కొరకు ఎల్లప్పుడు ముందు ఉండే మన ప్రియతమ నాయకుడు రాష్ట్ర మంత్రి కుబ్రా షాది ఖానాకు 90 లక్షలు మంజూరు



చేసినందువలన నంద్యాల పట్టణము ముస్లిం మైనారిటీ వర్గాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ముస్లిం మైనారిటీ సంక్షేమ కొరకు ఇలాగే సహాయ సహకారాలు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ద్వారా అందుతాయని ఆశిస్తూ ఉన్నామన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సబిహా పర్వీన్, ఇమాముల సంఘం నాయకులు, కరీముల్లా, అబ్దుల్ గని, మహబూబ్ బాషా, మహమ్మద్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మీరెప్పుడైనా ఊహించారా..

: ఒక్కరోజు ముందే పెన్షన్లు : ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**నందికొట్కూరుటౌన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** మీరు ఎప్పుడైనా ఊహించారా .. ఒక్క రోజు ముందే పెన్షన్ వస్తుందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పెన్షన్‌దారులనుద్ధేశించి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మంగళవారం తెల్లవారుజాము నుంచే నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని నాగటూరు, కొణిదేల, బిజినవేముల గ్రామాల్లో పర్యటించి పెన్షన్‌దారుల ఇళ్ల వద్దకు వెళ్లి మరీ పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గతంలో పెన్షన్లు రావాలంటే పెన్షన్‌దారులు ఎదురు చూసే పరిస్థితులు ఉండేవని, కూటమి ప్రభుత్వంలో పెన్షన్లను ప్రతి నెల ఒకటో తేదీననే అందజేస్తున్నామన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఒక్క రోజు ముందే పెన్షన్ పంపిణీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్క పెన్షన్‌దారుడికి ఒక్కరోజు ముందే పెన్షన్ అందజేసిన ఘనత తెదేపాకే దక్కిందన్నారు. ప్రజలు కోరుకున్న విధంగానే కూటమి ప్రభుత్వం పని చేస్తుందనడానికి ఈ పెన్షన్ల పంపిణీయే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం శర్మ, బిజినవేముల సర్పంచ్ రవికుమార్ యాదవ్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# నిషేధిత సముద్రపు జంతు జీవరాసుల అమ్మకాలపై మెరుపు దాడులు

: శ్రీశైల పుణ్యక్షేత్రంలో అక్రమ వ్యాపారులకు అడ్డాగా మారిన సముద్రపు జీవరాసులు,
: 42 షాపులపై ఏకధాటిగా మెరుపు దాడులు.
: రంగంలోకి దిగిన కేంద్ర అటవీ విజిలెన్స్ అధికారులు.

**ఆత్మకూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** జీవకోటికి మూలమైన పరమశివుని చెంతనే అటవీ అధికారుల మామూలుగా మత్తుతో జీవరాశి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని చెప్పవచ్చు. సముద్రంలో జీవించే అనేక విశిష్ట ఔషధ గుణాలు కలిగిన జల జీవ రాశులను అక్రమార్కులు వ్యాపార లబ్ధి కోసం వధించి సంహరించి అక్రమంగా రవాణా చేసి భక్తులను మాయపరిచి విక్రయించే తరుణంలో శ్రీశైల క్షేత్రంలో సైతం విక్రయాలు సాగించారు. వీరికి మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్న అటవీ క్షేత్రస్థాయి అధికారి శ్రీశైల పుణ్యక్షేత్రంలో వన్యప్రాణులతో పాటు జీవజలరాసులను సంరక్షణ చేయాల్సిన అధికారి అక్రమ వ్యాపారాలకు కొమ్ము కాస్తూ.. ప్రతి నెల ఒక్కొక్క షాపు నుంచి రూ. 10 వేల రూపాయలు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న విషయాన్ని కేంద్ర అటవీశాఖ విజిలెన్స్ అధికారులు ఏకధాటిగా ఆదివారం నంద్యాల జిల్లా శ్రీశైల పుణ్యక్షేత్రంలో గల 42 దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అనేక విలువైన జీవరాశుల యొక్క శంఖాలు, మొక్కలు, ఔషధ మూలికలు వివిధ రూపాలలో దేవుళ్లకు పూజించే విలువైన సముద్రపు ఔషధ మొక్కలు, నత్తలు శంకులు మరో ఇతర జీవరాసుల గవ్వలు వంటి వాటిపై అటవీశాఖ అధికారులు పర్యవేక్షణా లోపం కరువు కావడంతో ఏకంగా కేంద్ర అటవీ విజిలెన్స్ అధికారులు రంగంలోకి దిగి శ్రీశైల పుణ్యక్షేత్రంలో అక్రమ వ్యాపారాలపై కొరడా జూలిపించారు. గతంలో సైతం ఓ షాపులో గుజరాత్ ప్రాంతానికి చెందిన వేటగాళ్లు రహస్యంగా అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల చర్మాలను తీసుకోని వచ్చి అక్రమంగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్న విషయాన్ని కూడా దానికి క్షేత్రస్థాయి అధికారి నొక్కి పెట్టి ఉండడంతో... కేంద్ర అటవీ విజిలెన్స్ అధికారులు దాడులు చేయగా అసలువిషయం బయటకు పొక్కింది.. ప్రస్తుతం నల్లమల అడవి ప్రాంతంలోని పెద్దపులుల అభయారణ్యంలో ఆత్మకూరు వర్ణ ప్రాణి అటవీ డివిజన్ లో ఒకవైపు వన్యప్రాణుల మాంస విక్రయాలు మరోవైపు అడవి సంపదను కొల్లగొడుతూ అక్రమ టేకు స్మగ్లింగ్ ఇంతవరకు అసలు విషయం బయటకు పొక్కడం లేదు. నల్లమల అడవి ప్రాంతంలో కూడా కేంద్ర విజిలెన్స్ అధికారులు రంగంలోకి దిగి దాడులు చేస్తారా.. వదిలేస్తారా అనే విషయాన్ని వేచి చూద్దాం.







# అప్పుల భూతానికి.. మహిళ రైతు బలి

**ప్యాపిలి డిసెంబరు31ప్రభాతవార్త:** రైతులకు వ్యవసాయసాగు కష్టతరంగా మారింది. వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడులు రాక చేసిన అప్పులను చెల్లించే మార్గం కానరాక మనస్థాపం చెందిన అన్నదాతలు బలన్మరణాలకు పాల్పడుతున్నారు. వ్యవసాయ రంగానికి కోట్లాది రూపాయలను కేటాయిస్తున్నామని చెపుతున్న పాలకులు కర్షకుల ప్రాణాలను మాత్రం కాపాడలేక పోతున్నారు. సబ్సిడి పథకాలు ఎటు వెళ్ళుతున్నాయో అర్థం కాని పరిస్థితి నెలకోంది. అప్పుల బాధను తాళలేక మహిళ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ప్యాపిలి మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని పెద్దపూజర్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బోందిరాళ్ళ తిరుమలమ్మ(40) అనే మహిళ రైతు ఇంటిలో ఎవ్వరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు భర్త సుధాకర్ తెలిపారు. మృతురాలికి రెండు ఎకరాల పోలం ఉందని, వ్యవసాయసాగు కోసం 15 లక్షల రూపాయల వరకు అప్పులు ఉన్నాయని, రుణదాతల వత్తిడిని తట్టుకోలేక అప్పులు చెల్లించే మార్గం కనిపించక మనస్థాపానికి గురైన తిరుమలమ్మ ఆత్మహత్య చేసుకుందని ఆవేధన వ్యక్తం చేశారు.



మృతురాలికి ఒక కుమారుడు, కుమార్తె ఉనా న్నరని బంధువులు పేర్కోన్నారు. మృతురాలి భర్త సుధాకర్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ప్యాపిలి పోలీసులు విచారిస్తున్నారు.

# పెన్షన్ల పంపిణిలో ఎంపీ బస్తీపాటి



**కర్నూలు రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్తః** పేదల అభ్యున్నది కోసం కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని కర్నూలు ఎంపీ బస్తీపాటి నాగరాజు అన్నారు. మంగళవారం రూరల్ మండల పరిదిలోని పంచలింగాల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణి కార్యక్రమంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు. సచివాలయ సిబ్బందితో పాటు ఆయన ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈసందర్భంగా ఎంపీ బస్తిపాటి మాట్లాడుతూ పింఛన్ డబ్బులను పెంచి అందిస్తుండడంతో పింఛన్ దారులు సంతోషంగా ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ గోవర్ధన్, గ్రామ టిడిపి నాయకులు కృష్ణయాదవ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ బస్తిపాటి

**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 31, ప్రభాతవార్తః** కర్నూలు జిల్లా ప్రజలకు అధికారులకు ఎంపీ బస్తిపాటి నాగరాజు నూతన సంవత స్రర శుభాకాంక్షలు తెలిపారు. పాతసంవత్సరానికి విడ్కోలు పలికి నూతన సంవత స్రరానికి ఆనందంగా స్వాగతం పలుకుతామన్నారు. కొత్త సంవత స్రరం అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇక నూతన సంవత స్రరాన్ని పురష్కరించుకొని తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చేవారు పూలదండలు, బోకేలు స్వీట్ బాక్సులకు బదులుగా నోటు బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు తీసుకురావాలని ఎంపీ కోరారు.



# వేసవిలో తాగునీటి సమస్య లేకుండా ప్రణాళికలు సిద్ధం చేయండి




– సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**ఆదోని, డిసెంబరు 31, ప్రభాతవార్త** వేసవిలో తాగునీటి సమస్య లేకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య అధికారులు, ఎంపిడిఓ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండ చెరువులో నీటిని నిల్వ ఉంచుకోవడానికి ఏదైనా మరమత్తులు ఉంటే వాటిని గుర్తించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రజలకు తాగునీటిని అందించడంలో ఎటువంటి ఇబ్బందులు కలుగకుండ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సిపిడబ్ల్యుఎస్ స్కీం కింద ఉన్న గ్రామాల్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తుండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్‌డబ్ల్యుఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మజ, ఎంపిడిఓలు బంగారమ్మ, మనీమంజలి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వాస్తవాలు తెలుసుకుని మాట్లాడండి..!

– ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్



**హొళగుంద, డిసెంబరు 31, ప్రభాతవార్త** ఎమె ్మల్యే విరుపాక్షి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్ అన్నారు. మంగళవారం వన్నూరు క్యాంపు పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలోనే ఈ రోడ్డు మంజూరైందని ఎలా చెబుతారని, 4-10-2024న కలెక్టర్ ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో ఈ రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. 4-10-2024న వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉందా..టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉందా..తెలుసుకుని మాట్లాడాలన్నారు. ఎమ్మెల్యే విరుపాక్షి నిజానిజాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని లేనిపక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. తమ నోటికొచ్చినట్లు మాట్లాడడం పద్ధతి కాదన్నారు. గత ప్రభుత్వంలో ప్రధాన రోడ్డు అయిన ఆదోని-హొళగుంద రోడ్డుకు గుంతలు పూడే ్చ కార్యక్రమం కూడా చేపట్టడకపోవడం మీ చేతకానితనానికి నిదర్శనమన్నారు. దాదాపు వన్నూరు క్యాంపు, వన్నూరు గ్రామాలకు 70ఏళ్లుగా రోడ్డు లేక ఆయా గ్రామాల ప్రజల అవస్థలను గుర్తించి, హొళగుంద గ్రామ రైతులను దృష్టిలో ఉంచుకుని ఈ రోడ్డు పనులను కలెక్టర్‌తో మాట్లాడి చేయించుకున్నామన్నారు. సంక్రాంతిలోపు వన్నూరు క్యాంపు వాసులకు ఈ రోడ్డును గిఫ్ట్‌గా ఇస్తామన్నారు. భారత రాజ్యాంగంలో ప్రతిఒక్కరికి మాట్లాడే అర్హత ఉందని అయితే నోటికొచ్చినట్లు మాట్లాడడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. దాదాపు రూ.2కోట్ల నిధులతో హొళగుంద-కడ్లెమాగి రోడ్డు అలాగే రూ.కోటితో నెరణికి బైపాస్‌కు నిధులు మంజూరయ్యాయని, అన్ని నిధులు సమకూర్చుకుని ఫిబ్రవరి లేదా మార్చి నెలలో ఈ పనులు ప్రారంభిస్తామన్నారు. అలాగే రూ.88కోట్ల నిధులు ప్రపోజల్ ప్రభుత్వానికి పంపామని మొదటి విడతగా త్వరితగతిన రూ.20కోట్లు మంజూరు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబిసి డిస్ట్రిబ్యూషన్ చైర్మన్ కిష్టప్ప, వన్నూర్ క్యాంపు రమేష్‌రెడ్డి, మిక్కిలినేని శ్రీనివాసరావు, మహేష్, గోపాల్, రాఘవకృష్ణ, యువనేత మోయిన్, అబ్దుల్ సుభాన్, అబ్దుల్ రహిమాన్, తిమ్మయ్య, అలీసాబ్, సాలీసాహెబ్, రవి యాదవ్, బివిజి యూత్, వలి, రాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వంలోనే నిధులు మంజూరు

:- ఎమ్మెల్యే విరుపాక్షి

**హొళగుంద, డిసెంబరు 31, ప్రభాతవార్త** జగనన్న ప్రభుత్వంలోనే మార్లమడికి, వన్నూరు క్యాంపు గ్రామాల రహదారికి నిధులు మంజూరు ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. మంగళవారం నూతనంగా చేపడుతున్న హొళగుంద, వన్నూరు క్యాంపు రోడ్డు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలోనే మార్లమడికి, వన్నూరు క్యాంపు, నాగరకన్వి, కోగిలతోట, సమ్మతగేరి, పెద్దహ్యాట తదితర గ్రామాలకు రోడ్లు వేయడం జరిగిందన్నారు. అయితే కొంతమంది టిడిపి నాయకులు తమ ప్రభుత్వం వస్తూనే హొళగుంద, వన్నూరు క్యాంపుకు రోడ్డు వేస్తున్నట్లు డబ్బా కొట్టుకుంటున్నారన్నారు. ఇలా చెప్పడం టిడిపి నాయకులకు కొత్త కాదని వైసిపి ప్రభుత్వ హయాంలో మంజూరైన రోడ్లు తమ ప్రభుత్వంలో వేస్తున్నామని ఎలా చెప్పుకుంటారని ప్రశ్నించారు. ఆలూరు నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్‌గా తాను నియామకమైనప్పుడు రహదారులకు నిధులు వచ్చాయని ఎలక్షన్ కారణంగా నిధులు ఆగిపోయి మార్లమడికి రోడ్డు ఒక్కటే వేశామని తెలిపారు. ఎలక్షన్ తర్వాత ప్రభుత్వం మారడంతో టిడిపి తమ ప్రభుత్వంలోనే నిధులు మంజూరైనట్లు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. వైసిపి ప్రభుత్వంలో కొన్ని గ్రామాలకు బిటి, సిసిరోడ్లు వేయించామన్నారు. ప్రస్తుతం గత వైసిపి ప్రభుత్వంలో మంజూరైన నిధులతో ఈ రోడ్డు వేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి చూసి ఓర్వలేక తెదేపా నాయకులు దుష్ప్రచారాలు చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వినర్ షఫీవుల్లా, సర్పంచ్ తనయుడు పంపాపతి, ఇంగళదహాల్ మల్లికార్జున, వెంకటరెడ్డి, ఎస్‌కె గిరి, పాల్తూరు గోవిందు, మార్లమడికి చంద్ర, సీనియర్ నాయకులు శేషప్ప, పక్కీరప్ప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర కానుకగా గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు

**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 31, ప్రభాతవార్తః** రాష్ట్రంలో నదుల అనుసంధానానికి నాంది పలికి పట్టిసీమ ద్వారా నీళ్ళందిచిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాయలసీమ వెనకబాటుతనాన్ని దృష్టిలో వుంచుకొని గోదారి-బనకచర్ల ప్రాజెక్టుకు రూపకల్పన చేయడం రాయలసీమ సస్యశ్యామలం కావడం జరుగుతుందని టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి-బనకచర ్ల ప్రాజెక్ట ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారన్నారు. దాదాపు రూ.80 నుండి 90 వేల కోట్ల నిధుల ద్వారా కేంద్ర ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు సహకారంతో ఈప్రాజెక్ట నిర్మాణానికి పూనుకోని పోలవరం నుండి 200 టిఎంసిల నీటిని ప్రాజెక్టుకు మల్లించి అక్కడి నుండి బొల్లపల్లి రిజర్వాయర్‌కు మల్లించి అటు నుండి బనకచర్లకు నీటిని తీసుకువచ్చేందుకు మూడు దశల్లో నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకకుంటున్నట్లు పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయని సహాసోపేతమైన నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడకు మరోక్కసారి ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు అకెపోగు ప్రభాకర్, వై నాగేశ్వర్‌రావు యాదవ్, కె నాగేంద్రకుమార్, నాగరాజు యాదవ్, కె మహేష్‌గౌడ్, యల్‌వి ప్రసాద్, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.



# దాతృత్వానికి మరోపేరు బుడ్డా వెంగల్‌రెడ్డి

- బుడ్డా వెంగల్‌రెడ్డి సేవలను గుర్తుచేసిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**బనగానపల్లె రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్తః** రాయలసీమకు దాతృత్వంతో వెలుగు తెచ్చిన మహానుభావుడు దాతృత్వానికి మారుపేరుగా బుడ్డా వెంగల్‌రెడ్డి నిలిచారని ఆయన సేవలను ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ టెలికం అడ్వయిజరీ మెంబర్, బనగానపల్లె గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు బుడ్డా వెంగల్‌రెడ్డి 1822 మే 22 ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఉయ్యలవాడ గ్రామంలో జన్మించారని ఆయన చిన్నతనంలోనే తన దగ్గర ఉన్నవస్తువులను తోటి విద్యార్థులకు పంచుతూ ఔదార్యగుణంతో పేరుపొందారని బీసీ రాజారెడ్డి గుర్తుచేశారు. ప్రేమగా బుడ్డాడు అనే పిలిచే పిల్లలు తరువాత కాలంలో ఆయనను బుడ్డా వెంగల్‌రెడ్డి అని పిలువడం ప్రారంభించడం జరిగిందన్నారు. దాతృత్వ గుణం, వృద్ధి పెరుగుతున్న వయసుతోపాటు వెంగల్‌రెడ్డి ఔదర్యగుణం మరింత పెరిగింది. గ్రామ ప్రజల సంక్షేమం కోసం ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. చేదుదారిలో నడుస్తున్న యువకులకు మార్గం చూపుతూ వారికి ఉపాధి కలి ్పంచి సమాజాన్ని శ్రేయస్సు దిశగా నడిపించారు. డొక్కల కరువులో అపార దానం 1866లె సంభవించిన సమయంలో బుడ్డా వెంగల్‌రెడ్డి తన ఆస్తినంతా దారపోసి ప్రజల ప్రాణాలు కాపాడారని బీసీ రాజారెడ్డి తెలియజేశారు. కరువు కారణంగా అకలితో బాదపడుతున్న ప్రజలు బళ్లారి, చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాల నుండి ఉయ్యాలవాడకు చేరుకున్నారు. వెంగల్‌రెడ్డి తన ఇంట్లో ఉన్న ధాన్యాన్ని గంజిగా తయారుచేసి ప్రతిరోజు వేలాది మందికి భోజనం పెట్టారని చరిత్రలుచెబుతున్నాయన్నారు. మూడు నెలల పాటు ప్రతిరోజు 8 వేలకు పైగా పీడితుల అకలి తీర్చారు. వెంగల్‌రెడ్డి విద్యకు ప్రాధాన్యం ఇచ్చేవారని తన స్వగ్రామంలో పాఠశాలను స్థాపించారన్నారు. విద్యాభివృద్ధి శివరామశాస్త్రీ అనే పండితున్ని, కుటుంబాని ్న పోషించి విద్యాదానానికి ప్రొత్సహం ఇచ్చారు. వెంగల్‌రెడ్డి అపార సేవలకు బ్రిటిష్ పాలకులను సైతం ఆశ్చర్యపరిచాయి. విక్టోరియా మహారాణి ఆయన సేవలు గుర్తించి బంగారు పతకాన్ని బహుమతిగా ఇచ్చారు. మద్రాస్ గవర్నర్ కౌన్సిల్ గౌరవ సభ్యుడిగా ప్రొవిసియల్ జ్యూరీ సభ్యుడిగా ఆయనను నియమించారు. మహాదాత జీవితాంతం ఆరాధ్యుడు బుడ్డా వెంగల్‌రెడ్డి 1900 డిసెంబర్ 31 తుదిశ్వాస విడిచారు. రాయలసీమ ప్రజలు ఆయనను రేనాటి చంద్రుడిగా భావిస్తారు. బుడ్డా వెంగల్‌రెడ్డి జీవితం, దాతృత్వం, ఔదార్యం మనకు పాఠాలు చెబుతాయి. ఉన్నదంతా పంచు లేకుంటే జీవితానే ్న పంచు అనే నినాదానికి



ఆయన జీవితం నిదర్శనమని అని అలాంటి మహానుభావుడిని గుర్తించి ప్రభుత్వ పథకాల్లో బుడ్డా వెంగల్‌రెడ్డి పేరును చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీసీ రాజారెడ్డి కోరారు. భావితరాలకు, యువతకు ఆదర్శంగా ఉంటుందన్నారు. నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత ్సర శుభాకాంక్షలుః బనగానపల్లె నియోజకవర్గ ప్రజలకు తెదేపా నాయకులకు, కార్యకర్తలకు కుటుంబ అభిమానులకు నూతన సంవత ్సర శుభాకాంక్షలను బనగానపల్లె గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత ్సర వేడుకల్లో తాను అందుబాటులో ఉండనని తెలిపారు. ఈనూతన సంవత ్సరాన్ని ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని ఆ భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండాలని బీసీ రాజారెడ్డి అకాంక్షించారు.

# నేటి నుండి ఇంటరు విద్యార్ధులకు ఉచిత మధ్యాహ్నబోజన పథకం

**నంద్యాల, డిశంబరు 31, ప్రభాతవార్తప్రతినిది** రాష్ట్రంలో తెలుగు దేశం ప్రభుత్వం అదికారం చేపట్టిన పిదప వినూత్న పథకాలను అమలు చేస్తుంది. వృద్దులు, వితంతువులకు, అలాగే ఉచిత సిలెండర్ల పథకాలు అమలు చేస్తునే రాష్ట్రాన్నిప అబివృద్ధి పథములో నడిపిస్తుంది. నేటి మరోక కొత్తం సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్ట నుంది. ఎన్నో సంవత్సరాల నుండి విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత మద్యహ్న బోజనం ఏర్పాటు చేస్తుంది. నిన్నటి వరకు 10వ తరగతి మాత్రమే ఉచిత బోజనము ఏర్పాటు చేసిన ప్రభుత్వం నేటి



నుండి ఇంటరు విద్యార్థులకు కూడా మద్యహ్న బోజనం ఏర్పాటుకు శ్రీకారము చుట్టింది. ఇంటరులో కూడా దారిద్ర రేకకు దిగువన ఉన్నావారు చాలా మంది ఉన్నారని తలంచి వారి కోసం ఈ కొత్త పథకమును అమలు చేస్తుంది. 10 తర్వాత చాలా మంది విద్యను అభ్య సించడము మాని వేస్తున్న తరుణంలో కాలేజిల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేం దుకు ప్రభుత్వం ఈ అలోచనకు శ్రీకారము చుట్టింది. ఈ పథకము కోసం ప్రభుత్వం రూ115కోట్లు కేటాయించింది. రాష్ట్రంలో 475 జూనియర్ కాలేజిల్లోఈ మద్యహ్న బోజన పథకాని ఏర్పాటు చేస్తున్నారు. దీనికి సంబందించి జివోను కూడా ప్రభుత్వం జారీ చేసింది.